www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 30, సెప్టెంబర్ 2024 పేజీలు: 04

ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న

## మహా పాదయాత్ర

- త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్ పుట్ట

3లో



# పంటల జన్యు వనరుల పరిరక్షణపై

# అవగాహనా సదస్సు



## జీవ వైవిధ్యంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి..

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ సెప్టెంబర్ 29:


**పంటల జన్యు వనరుల పరిరక్షణపై అవగాహన** సదస్సు మరియు జీవవైవిధ్య ప్రదర్శన పై జాతీయ మొక్కల జన్యు వనరుల బ్యూరో ప్రాంతీయ స్థానం రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలం మన్ననూర్ వనమాలిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతున్న.. పంటల జన్యు వనరుల పరిరక్షణపై అవగాహన సదస్సు మరియు జీవవైవిధ్యం పై రైతులు అవగాహన కలిగి వుండాలి. రైతులకు సహజ వనరుల పరిరక్షణ, వాటి వినియోగంపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని జాతీయ మొక్కల జన్యు వనరుల పరిరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. పంటలోని చెత్తను మిగతా 2లో..



# బాలికపై అఘాయిత్యం..!



## నిందితుడిని కాపాడుతున్న నేతలు!



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 29:

**కామాంధుల దాడులకు అభం శుభం** తెలియని చిన్నారులు కూడా బలవుతున్న ఘటనలు రోజూ వింటూనే ఉన్నాం.తాజాగా అలాంటి ఘటనే నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేరకు.. మండలంలోని ఓ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఓ చిన్నారికి మాయమాటలు చెప్పి స్కూలు వద్ద నుండి మైలారం గుట్ట పైకి తీసుకెళ్లి అగాయిత్యానికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. చిన్నారి అరుపులు విని చుట్టు పక్కల వారు ఆమెని కాపాడారు. మండలంలో వినాయకచవితి వేడుకల సమయంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకొ చ్చింది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు నిందితుడిపై ఎలాంటి కేసు నమోదవకపోవడం గమనార్హం.అతడికి స్థానికంగా ఉన్న పొలిటికల్ లీడర్ల సపోర్ట్ ఉందని, అందుకే అతడిపై ఈ కేసు నమోదు కావడం మిగతా 2లో..







# పంటల జన్యు వనరుల పరిరక్షణపై అవగాహన సదస్సు

(మొదటిపేజీ తరువాయి..)

కాల్చడం వల్ల కలిగే నష్టాన్ని, వాతావరణ కాలుష్యాన్ని గురించి వివరించారు. పంట వ్యర్థ పదార్థాలను పంటలకు ఉపయోగించుకునే విధానాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. అలాగే సహజ వనరుల పరిరక్షణ వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. సమగ్ర పోషణ యాజమాన్య, నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. బిందు సేద్యంతో పంటల సాగు విధానం, భూగర్భ జలాలు అడుగంటిన సందర్భాల్లో నీటి ఎద్దడిని ఎలా ఎదుర్కోవాలనే అంశాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శాస్త్రవేత్తలు ,రైతులు మహిళలు పాల్గొన్నారు.



## నాల్గవ తరగతి బాలికపై అఘాయిత్యం!

(మొదటిపేజీ తరువాయి..)

లేదని ఆరోపణలు ఉన్నాయి. అయితే నిందితుడిపై ఇప్పటికే బైకు దొంగతనం కేసు నమోదైనట్లు తెలుస్తోంది. అలాగే మత్తు పదార్థాలకు బానిసగా ఉంటూ అనేకమంది యువతను కూడా చెడు వ్యసనాలకు బానిస చేశాడని ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే బాధిత చిన్నారికి తల్లి చిన్నతనంలోనే చనిపోగా.. తండ్రి మాత్రమే ఉన్నాడు. అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటోంది. నిందితుడిని అరెస్ట్ చేసి వెంటనే శిక్ష పడేలా చేయాలని, బాధిత చిన్నారికి న్యాయం చేయాలని బాలిక కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయమే ఎస్సై గురు స్వామిని వివరణ కోరగా.. ఘటనపై ఫిర్యాదులు అందాయని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## ఆదివాసి చెంచు గిరిజనులకు ఉచితంగా కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు పంపిణీ

- ఆదివాసి గిరిజనులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 29:

పదర మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఆదివాసి చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని అర్హులైన వారందరకి కుల ధ్రువీకరణ ఆధార్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రత్యేక సెంటర్ ఇంకా రెండు రోజుల వరకు పనిచేస్తుంది ఇందులో ఆధార్, కులము, ఆదాయము, లోకల్, బర్త్ తదితర సర్టిఫికెట్లను ఆదివాసి చెంచు గిరిజనులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పదర మండలంలోని వివిధ చెంచు పెంటలకు చెందిన అర్హులైన ఆదివాసి చెంచు గిరిజనలు అవసరమైన అన్ని సర్టిఫికెట్లను ఉచితంగా పొందాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదివాసి చెంచులకు కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి తాసిల్దార్ సురేష్ బాబు, ఎమ్మార్వై శేఖర్, ఎంపీడీవో బాలచందర్ , పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రామలింగ యాదవ్, ప్రవీణ్ స్థానిక నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 29:

నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజక వర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ మహాసభలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మథర పట్టణంలో జరుగుతున్న జాతీయ సమావేశాలలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ అధ్యక్షులు త్రివిక్రమ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 20, 30.ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ జీవితాలను సమాజం కోసం అంకితం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ జర్నలిస్ట్‌లకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. 10ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల జీవనస్థితిగతులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో అనారోగ్యం బారిన పడి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి పది లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ,అచ్చంపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు స్పందించకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో రిలే దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమార్ల భాస్కర్, సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, లక్ష్మణ్ రాజ్ యాదవ్ పాల్గొన్నారు.





## వైద్యులు సమయపాలన పాటించాలి

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 29:

అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అకస్మిత సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు షెడ్యూల్ పాటించాలన్నారు. ఆదివారం అచ్చంపేటలోని 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజు డ్యూటీకి హాజరయ్యే వైద్యుల రికార్డులను పరిశీలించారు. విధుల్లో ఉండాల్సిన వైద్యులు, సిబ్బంది లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ షెడ్యూల్ ను పాటించి పేదలకు వైద్యం అందించాలని సూచించారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్యసేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్ని వార్డుల్లో రోగులను విచారించి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, నాయకులు అంటి మల్లేష్ పాల్గొన్నారు.





# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ శిబిరం

◆ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారంతో వందమంది కాలనీ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్-సెప్టెంబర్ 29:**

కార్పొరేట్ హాస్పిటల్ వైద్యులు పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆర్బిఐ సమత నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ మల్కాజ్ గిరి వారిచే ఉచిత హెల్త్ క్యాంప్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ముద్దం నరసింహ యాదవ్ సహకారతో వందమంది కాలనీవాసులకు వివిధ పరీక్షలను నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు లోహిదాస్, కార్యదర్శి నాగేశ్వర్ రావు, సహాయ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రామచంద్రరావు, రాధాకృష్ణ, నితిన్, ఝాన్సీ, సదాలక్ష్మి, సుధా, ప్రమీల, మీనాక్షి, కిరణ్మయి, లోకేష్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి..

- డిజె సౌండ్లకు నో పర్మిషన్: ఏసిపి
- దుర్గామాత మండపం నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి: ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 29:**

దుర్గామాత నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, బేగంపేట ఏసిపి గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. ఆదివారం నాడు నియోజకవర్గం లోని డ్రీమ్ ల్యాండ్ ఫంక్షన్ హాల్ లో బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, దుర్గ మాత విగ్రహాల నిర్వాహకులు, బ్యాండు, డీజే ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఏసిపి గోపాలకృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. దుర్గామాత నవరాత్రి వేడుకలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని, డిజె సౌండ్ ఉపయోగించవద్దని, మండపం నిర్వాహకులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో బేగంపేట, బోయిన్ పల్లి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





# మీకోసం వచ్చా.. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 29:**

ప్రజల కోసమే పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ పేర్కొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 5 శాంతిదీప్ కాలనీలో ఆదివారం మీట్ యువర్ మెంబర్ కార్యక్రమాన్ని నిర్వహించిన రామకృష్ణ, కాలనివాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శాంతి దీప్ కాలనీ వాసులు సమస్యలను తెలుసుకున్న ఆయన పరిష్కారానికి హామీ ఇచ్చారు. నూతన నాళాలు, వాటర్ లైన్, సీసీ రోడ్డు, వీధి దీపాలు తదితర సమస్యలను కాలనీ వాసులు ప్రస్తావించగా కొద్ది రోజుల్లో వాటి పనులు చేపడతామని అన్నారు నాళాలకు సంబంధించి శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని దానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వదిలివేసిందని, కంటోన్మెంట్ అభివృద్ధికి కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. తాగు నీటి విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్షపాతం వహిస్తూ కంటోన్మెంట్ ప్రజల గొంతు కొస్తుందని, రాష్ట్రప్రభుత్వ తీరుకు నిరసనగా కంటోన్మెంట్ ప్రజలు పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాత్ర ఎనలేనిదని, కేంద్ర ప్రభుత్వ నిధులు మరియు బోర్డు నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. వికసిత భారత్ నిర్మాణానికి సహకరించండి దేశంలో ఈ పదేళ్ల కాలంలో అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, రోడ్లు, రైళ్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎయిర్పోర్ట్, సంక్షేమ పథకాలు, విదేశీ విధానం, ఉచిత రేషన్, ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ వంటి అనేక విషయాల్లో బిజెపి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని పేర్కొంటూ వికసిత భారత్ నిర్మాణంలో అందరి భాగస్వామ్యం కోసం బిజెపి లో సభ్యత్వం తీసుకుని బిజెపి తో కలిసి నడవాలని తెలిపారు. అందుకు 8800002024 నంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతి దీప్ కాలనీ వాసులు పాల్గొన్నారు.





# కార్పొరేట్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలి

◆ మెడికవర్ హాస్పిటల్ సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 29:**

కార్పొరేట్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన అభినందనీయమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. 3వ వార్డులో లాలషా దర్గావారి ఆధ్వర్యంలో మెడికోవర్ హాస్పిటల్ బేగంపేట్ వారి సహకారంతో కారానాలో నిర్వహించిన ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ హాజరై ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ... పేదలకు ఉచిత హెల్త్ చెకప్ క్యాంపును నిర్వహిస్తున్న మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్రఫ్, ముప్పిడి మధుకర్, భాస్కర్, జమిల్, మిర్జాబహి, జావిద్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్..

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 29**

పాలకుర్తి మండలం కోతుల బాధ గ్రామంలో. చిట్యాల నరసమ్మ. కీర్తిశేషులు మల్లయ్య కుమారుడు చిట్యాల సతీష్ రజకుడు. అదే గ్రామానికి చెందిన ఏనుగు వెంకట్ రెడ్డి విజయ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన గారి కూతురు రేవతి .చిట్యాల సతీష్ గత రెండు సంవత్సరాల నుంచి ప్రేమించుకున్నారు ఆగస్టు 28/8/2024వ హనుమకొండలో చింతగట్టు లో ప్రేమ వివాహం చేసుకున్నారు ప్రస్తుతం వారు అందుబాటులో లేకపోవడంతో సతీష్ తల్లి గారు చిట్యాల నరసమ్మ గారు గ్రామంలోని ఒకరే ఉండడంతో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో ఇంటిలోని వున్నా




నరసమ్మను కాపుగాచి అమ్మాయి వాళ్ళ తండ్రి ఏనుగు వెంకట్ రెడ్డి విజయ ఏనుగు రవి లత బాబాయి పిన్ని ఏనుగు ఎల్లారెడ్డి భాగ్యమ్మ నాయనమ్మ తాత యాదమ్మ వీరందరూ నరసమ్మ ఇంటి మీదికి పోయి దాడి చేయగా ఏడుచుకుంటూ వారిన తప్పించుకొని కొద్ది దూరంలో గల వాళ్ళ మరిది ఇంటికి పోగా అక్కడికి కూడా పోయి నరసమ్మ జుట్టు పట్టుకొని కొట్టి పిడుగులు గుద్ది కొంటూ అడ్డువచ్చిన వారి బంధువులను కూడా కొట్టడంతో చుట్టూ పక్కన వారు రావడంతో అడ్డుకోగా వారు పోవడం జరిగింది అక్కడున్న వారు నాకు సమాచారం ఇవ్వడంతో వారిని పాలకుర్తి పోలీస్ స్టేషన్ తీసుకపోయి అమ్మాయి తల్లిదండ్రుల మీద నరసింహ మీద చేయి చేసుకున్న వారి కుటుంబ సభ్యులందరి అటెండ్ మర్డర్ కేస్ అత్యయాత్నం కేసు పెట్టాలన పోలీస్ స్టేషన్లలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జనగామ జిల్లా కార్యదర్శి పాల్గొని కేసు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలారం వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు, ఏదునూరి మదారు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.



# ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర

## - త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్ పుట్ట

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:**

త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం (నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే 18/09/24 పౌర్ణమి నాడు 7వ సారి మహా పాదయాత్ర ప్రారంభించి నేడు ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి, అభినందనలు తెలిపారు. వారి యోగక్షేమాలు తెలుసుకోని, తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి 7 వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మాహా పాదయాత్రలో భాగస్వమ్యం అయ్యామని, ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్, త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహా రావు, వెంకట్రావు, ఏసీఆర్ఓలు నరేష్, సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి 75కేజీల బియ్యం అందచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య

**తొర్రూర్:** పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన పొన్నోజు శంకరయ్య చారి కుటుంబానికి,75 కేజీల బియ్యం, ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ 11 వార్డు అధ్యక్షులు, మాజీ వార్డు మెంబెర్ జంజిరాల మనోహర్ ఆర్థిక సహాయం అందించి తన సేవ తత్పరతను చాటుకున్నారు.ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా ఎవరు ఏ ఆపదలో ఉన్న నిరంతరంగా సహాయ సహకారాలు అందించి చేయూతనిస్తున్న పెదగాని సోమయ్య సేవలు మరువలేనివని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నోజు శోభన్, లక్మణ్, యశ్వంత్, బ్రహ్మాచారి, లొంక రాజు,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవ కార్పొరేషన్‌కు వెంటనే నిధులు మంజూరు చేయాలి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 29:**

గొల్ల కురుమల కోసం ఏర్పాటుచేసిన యాదవ కార్పొరేషన్ కు వెంటనే నిధులు మంజూరు చేసి యావత్తు యాదవ ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ రెండో విడత కార్యక్రమానికి డీడీలు కట్టిన లబ్ధిదారులకు వెంటనే తిరిగి వారి ఖాతాలో జమ చేయాలని లేదా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసి వాటి విలువ గల నగదును నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో వేయాలన్నారు. అదేవిధంగా యాదవులకు మంత్రి పదవులతో పాటు నామినేటెడ్ పదవులను కేటాయించాలని కోరారు. యాదవులు ఆర్థికంగా బలోపేతం కావడానికి పలు పథకాలను ప్రవేశ పెట్టాలన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 29:**

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కొమ్ము రామచందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనతోపాటు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10 తరగతి చదివిన స్నేహితులు మృతుని కుటుంబానికి అండగా నిలవాలని తలచారు. అనుకున్నదే తడవుగా స్నేహితులతో మాట్లాడి 20 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సదరు మొత్తాన్ని భార్య రమ, కుమారులు శ్రీకాంత్, రాజులకు అందజేశారు. సహాయం చేసిన వారిలో దీకొండ శ్రీనివాస్, వెంకటరమణ, కృతి రెడ్డి, ఎద్దు కొమురెల్లి, సారయ్య, బాదం వెంకన్న, శ్రీనివాసచారి, సునీత, సంధ్యారాణి, మారస్వామి, వెంకటరెడ్డి, రమేష్, ఐలయ్య, పద్మ. హేమలత నవీన్, సంపత్, వెంకటేశ్వర్ల, రాజు, ఉమారాణి, కవిత., సోమనరసయ్య, రామ్మూర్తి. ప్రవీణ్, కొమ్ము అరుణ. శ్రీలత, రమ ఉన్నారు.